సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 29, జూలై 2024 పేజీలు - 8

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట ఆలయ పరిసర ప్రాంతాలతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లో ఉదయం నుండి ఎడ తెరపి లేకుండా కురుస్తున్న ముసురు వర్షం. గత రెండు రోజులు మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికియాదాద్రి ఆలయ సన్నిధిలో తగ్గిన రద్దీ.ఆదివారం ఐనప్పటికీ నిత్యం భక్తుల సందడితో రద్దీగా ఉండే ఆలయ పరిసరాలు భక్తులు లేక బోసిపోయినవి.భక్తుల రద్దీ తక్కువగా ఉండటముతో అరగంటలోపే స్వామి వారిని దర్శించుకుని వెనుతిరుగుతున్న భక్తులు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 23,53,996.

# "కృషి" యాప్‌ను ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్గొండ జిల్లా బ్యూరో

సుస్థిర వ్యవసాయ పద్ధతులను అవలంబిస్తూ అధిక దిగుబడులను సాధించేలా రైతులను పోత్రహించేందుకు కోణం ఫౌండేషన్ నేతృత్వంలో రూపొందించిన "కృషి" యాప్‌ను తెలంగాణ రాష్ట్ర రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అభినందించారు. ప్రపంచ ప్రకృతి దినోత్సవం సందర్భంగా రాష్ట్ర రైతాంగానికి భరోసా ఇచ్చే కృషి యాప్‌ను ప్రారంభించారు. విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించి మాతృదేశంపై మమకారంతో కోణం ఫౌండేషన్‌ను స్థాపించి కృత్రిమ మేధస్సును ఉపయోగిస్తూ కృషి పేరుతో రైతులకు తోడ్పాటును అందిస్తున్న వ్యవస్థాపకుడు సాందీప్ కోణంను అభినందించారు. సంక్షోభంలో ఉన్న వ్యవసాయరంగాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కోణం ఫౌండేషన్ కృషి అనేకమంది అగ్రి ఎంటర్‌ప్రేన్యూర్స్‌కి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అ సందర్భంగా కోణం ఫౌండేషన్ వ్యవస్థాపకులు కృషి లక్ష్యాలను అములు చేస్తున్న తీరును వివరించారు. జీవవైవిద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్రకృతి పరిక్షణలో భాగస్వామ్యం వహిస్తూ కృషి కార్యక్రమాలతో రైతులకు



స్వచందంగా సేవలందిస్తున్నామన్నారు. ఇప్పటికే నల్గొండ జిల్లాలో ఎంపికి చేసిన 31 గ్రామాలకు చెందిన 2500 మంది రైతులకు కృషి ద్వారా సలహాలు, సూచనలు ఇస్తూ వారు అధిక దిగుబడులు సాధించేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీసీవో ఎం.వి. గోనా రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు మహేష్, నరేష్ పాల్గొన్నారు.

# పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన నన్ను బాగు చేయరా.....?

- సీసీ రోడ్డు ఏమో దేవుడెరుగు కనీసం మాకు బీటీ రోడ్డు సౌకర్యం లేదా
- ఎన్నికల హామీలకే పరిమితమవుతున్న నెరటోనిగూడెం అవాస గ్రామం
- రోడ్ అయ్యేంత వరకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు దూరమా...?
- ఎన్నికలకు దూరంగా ఉండాలని ఏకగ్రీవ తీర్మానం చేస్తుకున్నట్లు సమాచారం...



మునుగోడు, మేజర్‌న్యూస్ : పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన నన్ను బాగు చేయరా ఆని రోధిస్తుంది. ఇంకెన్నాళ్లకు నా బాధను పట్టించుకునేవారు వస్తారని ఎదురుచూస్తుంది. కేవలం ఎన్నికల వచ్చినప్పుడే నేను గుర్తుకు వస్తానని ప్రశ్నిస్తుంది. అయినా గాని నేను ఇంకెంతకాలం ఓపిక పట్టాలి అని అంటుంది ఆవాస గ్రామం వివరాల్లోకి వెళితే మండలంలోని సింగారం గ్రామం పరిధిలోని ఆవాస గ్రామం నెరేటోని గూడెం సింగారం గ్రామానికి కూత వేటు దూరంలో ఉండి 120 నుండి 130 జనాభా కలిగి ఉన్నది.ప్రతి గ్రామ పంచాయతీ పాలక వర్గానికి 8 వార్డ్ సభ్యుడిగా పంపుతుంది. ప్రతి గ్రామ పంచాయతీ ఎన్నికలో ఎంతో కీలకంగా వ్యవహావరిస్తున్న ఈ ఆవాస గ్రామం సరియన రోడ్ సౌకర్యం లేక వర్షాకాలంలో ఎన్నో అవస్థలకు గురి అవుతూ కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఏ చిన్నపాటి చినుకులు పడిన గ్రామస్తులు వెళ్లడానికి వీలు లేకుండా చిత్తడిగా మారి గుంటలను తలపిస్తుంది. గ్రామంలో ఎక్కువ యాదవ కుటుంబాలకు చెందిన రైతులు ఎక్కువ ఉండటం వలన రోజు వారీగా జీవనోపాధి కోసం గొర్రెలను మేపుకొని ఇంటికి వెల్లుదామంటే ఎక్కడ గుంటలలో పడుతామని భయ బ్రాంతులకు గురి అవుతున్నారు. ఇంకెన్నాళ్ళు మాకు రోడ్

మిగతా 2లో

# బహిరంగ ప్రదేశాలలో మద్యపానం సేవిస్తే కఠిన చర్యలు

## డిఎస్‌పి కొలను శివరాం రెడ్డి

## ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే సహించేది లేదు

## బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారిపై నిరంతర నిఘా

## రాత్రి వేళల్లో రోడ్లపై హల్‌చల్ చేస్తే చర్యలు తప్పవు






నల్గొండ జిల్లా బ్యూరో

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని నల్గొండ డిఎస్పీ కె.శివరాం రెడ్డి హెచ్చరించారు. శనివారం రాత్రి నల్గొండ పట్టణ పరిధిలోని బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవిస్తున్న వారిని గుర్తించి వారిపై కేసు నమోదు చేయడంతో పాటుగా వారికి కౌన్సిలింగ్ ఇచ్చారు. మద్యపానం సేవించడంతో పాటురాత్రి సమయాలలో ద్విచక్ర వాహనాలతో రోడ్లపై హల్‌చల్ చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించే విషయంలో పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. ఇకపై ప్రతినిత్యం పట్టణంలోని వన్‌టౌన్, టూటౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలో బహిరంగ మద్యపానం చేసే వారిపై నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. ఎక్కడైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించే వారి వివరాలను డయల్ 100 ద్వారా సమాచారం ఇస్తే వెంటనే అక్కడకు చేరుకోని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. నియంత్రణలో పోలీసులకు ప్రజలంతా సహకరించాలని కోరారు. శనివారం రాత్రి ఇద్దరు సిఐలు, పలువురు పోలీసు సిబ్బందితో 11 బృందాలుగా పట్టణంలో బహిరంగ మద్యపానం సేవిస్తున్న 50 మందిని గుర్తించి కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు వారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా రాత్రి సమయాలలో ఇబ్బందులకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలపై త్రిబుల్ రైడింగ్ చేయడంతో పాటు నంబర్ ప్లేట్లు లేని వాహనాలపై రోడ్లపై హల్ చల్ చేస్తూ వారి వద్ద నుండి 54 బైకలను స్వాధీనం చేసుకొని కుటుంబ సభ్యుల సమక్షంలో పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. వన్‌టౌన్ సిఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, టూ టౌన్ సిఐ డానియల్ ఎస్సైలు సందీప్ రెడ్డి, రాజు, శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# డా'చేరాల ప్రకాష్‌కు అమెరికన్ విస్డం పీస్ యునివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం

8లో

సూర్య



# సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాతనే ఎన్నికలు నిర్వహించాలి

## లాకావత్ యాకు నాయక్



తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : గత ప్రభుత్వ హాయంలో గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని మండల సర్పంచుల ఫోరం మాజీ ఉపాధ్యక్షులు లాకావత్ యాకు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ దేశానికి గ్రామాలు పట్టుకొమ్మల లాంటివని ప్రభుత్వాలు చెబుతుంటాయి కానీ వాటి వ్యవస్థను పట్టించుకోవడంలో విఫలమయ్యాయని అన్నారు. అలాంటి గ్రామ పంచాయతీలకు గత సంవత్సరం నుండి ఒక్కొక్క గ్రామ పంచాయతీకి పల్లెప్రకృతి వనాలు,క్రీడా ప్రాంగణం, స్మశానవాటికలు, డంపింగ్ యార్డు,వీధి దీపాల నిర్వహణ,ట్రాక్టర్ నిర్వహణ,సీసీ రోడ్డు, డ్రైనేజీ, మిషన్ భగీరథ, స్మశానవాటికలో బోర్ మోటార్, పారిశుద్ధ్య పైపుల లీకేజీ మరమ్మతుల పనుల యం.బి రికార్డు చేసుకొని ఉన్నప్పటికీ పనులపై పెండింగ్ లో బిల్లులు అందక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. గత సర్పంచులకు పెండింగ్ లో ఉన్న బిల్లులను చెల్లించిన తర్వాతనే ప్రభుత్వం సర్పంచి ఎన్నికలు నిర్వహించాలని లేనిచో ఆగస్టు 2న సెక్రటేరియట్ ముందు గాంధేయ మార్గంలో నిరసన చేపడుతామని అన్నారు.

# ఈనెల 31న చలో ఇంద్రపార్క్‌ను జయప్రదం చేయండి

## - ఎండి ఇమ్రాన్



భువనగిరి మేజర్‌న్యూస్ఃఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి ఈనెల 31వ తేదిన చలో ఇంద్రపార్క్ వద్ద జరిగే ధర్నా ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఆటో యూనియన్ ముఖ్య నాయకులతో కలసి కరపత్రంను విడుదల చేసారు.అనంతరం మాటలాడుతు మొన్న జరిగిన శాసన సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి వస్తే తాము ఆటో మరియు క్యాబ్ డ్రైవర్లకు సంవత్సరానికి 12వేలు ఇస్తామని,సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి నేటికి 8 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలను అమలు చేయడంలేదని అన్నారు.మహలక్ష్మి పథకంతో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించడంతో ప్రయాణీకులు ఎవరు ఆటోలను ఎక్కడంలేదని,ఆటో కార్మికుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.రాష్ట్ర కాంగ్రేస్ ప్రభుత్వం ఆలోచించి వెంటనే ప్రతి ఆటో డ్రైవరు నెలకు రూ॥10వేలు ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేసారు.ఈ నెల 31వ తేదిన జరపతలపెట్టిన చలో ఇంద్రపార్క్ ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు,ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేశ్,ప్రదాన కార్యదర్శి సామల భాస్కర్,నాయకులు ఉపేందర్,ఎడ్ల నరేష్,కొత్త కృష్ణ,తదితరులు పాల్గోన్నారు.

# పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన నన్ను బాగు చేయరా.....?

(మొదటిపేజీ తరువాయి)

సౌకర్యం ఉండదా అని అవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎన్నో సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న గాని కేవలం ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రాజకీయ నాయకులు వచ్చి స్వార్ధ పూరిత హామీలు ఇస్తున్నారని విమర్శిస్తున్నారు. కేవలం మాతో ఓట్లు వేయించుకుంటున్నారనీ ప్రశ్నిస్తున్నారు. ఇక లాభం లేదని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు దూరంగా ఉండాలని గ్రామస్తులంతా ఏకగ్రీవంగా తీర్మానం చేసుకున్నట్లు సమాచారం. వారిచ్చే తాయిలకు, డబ్బులకు లొంగకుండా గ్రామానికి రోడ్డు అయ్యేంతవరకు ఎవరికి కూడా ఓటు వేయొద్దని ఖరాకండిగా నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది.సింగారం గ్రామం వాగు బ్రిడ్జి నిండా ఒక కిలోమీటరు దూరం లేకున్నా మా గూడెం నుండి నిత్యం చాలా మంది వాహనదారులు గూడెం మీదుగా వెళ్లి కచలాపురం, పలివేల మీదుగా చౌటుప్పల్ వరకు వెళ్ళుతుంటారని తెలుపుతున్నారు. ఒనిండా ఒక కిలోమీటరు దూరం లేని మా గ్రామానికి ఇకనైనా జిల్లా మంత్రి, స్థానిక ఎంఎల్ఏ, జిల్లా అధికారులు పట్టించుకోని సీసీ రోడ్డుమో దేవుడెరుగు కానీ కనీసం మాకు బిటి రోడ్ సౌకర్యం కల్పించాలని వేడుకుంటున్నారు.అప్పటి వరకు అక్కడక్కడ గుంటలు గుంటలుగా ఉన్న ప్రదేశాలను పూడ్చివేయాలని గ్రామస్తులు ముక్త కంఠంతో కోరుతున్నారు.

# ఆర్ధిక సహాయం అందజేసిన కర్నే జ్యోతి వీరేశం



మోత్కూర్ మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని దాచారం గ్రామానికి చెందిన సూరారం జాని ఆకాల మరణం చెందడంతో కర్నే జ్యోతి వీరేశం జాని మృతదేహంపై పుష్పగుచ్చం ఉంచి,వారి కుటుంబ సభ్యులను పరామర్శించినారు. అనంతరం అట్టి కుటుంబ సభ్యులకు రూ॥5వేల ఆర్ధిక సహాయంను అందించారు.ఈ కార్యక్రమములో మాజీ వార్డు సభ్యులు అంతటి సంతు,గ్రామస్తులు భీమనబోయిన అవిలయ్య,పట్టేపాక నర్సయ్య, సూరారం నాగరాజు,సూరారం నవీన్, తాటిపాముల మహేందర్,సూరారం ఆశోక్,ఆకుల బిక్షం,బొత్తల యాదయ్య, సూరారం లక్ష్మయ్య,గోలి నవీన్ పాల్గోన్నారు.

# "దిన్ దయాల్ జీ ఫౌండేషన్" ఆర్ధిక సహాయం



భువనగిరి, మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాలిటి పరిదిలోని 5వ వార్డు సంజీవ నగర్‌కు చెందిన పంపరి సత్తయ్య మరణించడంతో తుమ్మల నగేష్ ఆద్వర్యంలో వారి కుటుంబ సభ్యులకు "దిన్ దయాల్ జీ "ఫౌండేషన్ సహకారంతో రూ॥5వేల 50కిలోల సన్న బియ్యంను అందించారు.ఈ కార్యక్రమములో బిజెపి సీనియర్ నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు,యాట వెంకటేష్,ఎరువుల శివప్రసాద్,అంతటి నరేష్, రాహూల్ సింగ్,దిడ్డికాడి మహేష్,పంపరి కార్తీక్ పాల్గోన్నారు.

# రేపల్లె ప్యాసింజర్ రైల్‌ను నాగిరెడ్డిపల్లిలో ఆపాలి

## - కాంగ్రేస్ ఉపాధ్యక్షులు చుక్క స్వామి



భువనగిరి మేజర్ న్యూస్ : బీబీనగర్ టు నడికుడి రైలు మార్గం నాగిరెడ్డిపల్లి రైల్వే స్టేషన్‌లో గతంలో రేపల్లె ప్యాసింజర్ రైలు ఆగేది.కాని రైల్వే శాఖ ఇటివల కాంలో బంద్ చేసారని మరియు సికింద్రబాద్ టు తిరుపతి పోయే నారాయణద్రి ఎక్స్‌ప్రెస్ రైలును కూడ నాగిరెడ్డిపల్లిలో ఆపాలను కోరుతు నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్,మండల కాంగ్రేస్ ఉపాధ్యక్షులు చుక్క స్వామి ఆద్వర్యంలో ఆదివారం భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి వినతి పత్రంను ఇచ్చారు.అనంతరం చుక్క స్వామి మాటలాడుతు రేపల్లె రైలును బంద్ చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెల్పారు.ఈ రైల్వే స్టేషన్ పరిదిలో నాగిరెడ్డిపల్లి, బొల్లెపల్లి, ఎర్రంబెల్లి,గౌస్ నగర్,నందనం,అనాజిపురం,టేకుల సోమారం, పైల్వాన్‌పురం, మాదారం గ్రామాల ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని తెల్పారు.అందరు వ్యవసాయ దారులు కావడంతో పండించిన పంటను హైద్రాబాద్ తీసుకుపోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెల్పారు.ఈ కార్యక్రమములో మహేందర్ నాయక్,జంగయ్య యాదవ్,ఆశోక్ పాల్గోన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర్వ దేవాలయంలో ఆర్‌కే ఆసుపత్రి ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం





భువనగిరి మేజర్‌న్యూస్ఃతెలంగాణ రెండవ తిరుపతిగా పెరుగాంచిన భువనగిరి పట్టణ శివారులో ఉన్న ప్రముఖ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం భువనగిరి పట్టణంలోని ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రి శ్రీ ఆర్‌కే ఆసుపత్రి యాజమాన్యం డా॥ రాజ్ కుమార్ చావా ఫౌండేషన్ సహకారంతో 110వ మేగా ఉచిత వైద్య శిబిరంను ఆదివారం ప్రారంబించారు.ఈ సందర్బంగా ఆలయ యాజమాన్యం 110వ మేగా ఉచిత వైద్య శిబిరంను ప్రారంబించారు.ఈ శిబిరంలో 200 మందికి పరిక్షలను నిర్వహించి కావలసిన వారికి ఉచితంగా మందులను పంపిణి చేసారు.ఈ సందర్బంగా యాజమాన్యం వారు మాటలాడుతు పేద ప్రజలకు శ్రీ ఆర్‌కే ఆసుపత్రి యాజమాన్యం డా॥రాజ్‌కుమార్ చేస్తున్న ఉచిత వైద్య సేవలను కొనియాడినారు.శ్రీ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు నిండుగా ఉంటాయని తెల్పారు.అనంతరం డా॥రాజ్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# 19వ వార్డుకు నిధులను కేటాయించండి

## - కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మి కృష్ణ యాదవ్

భువనగిరి మేజర్‌న్యూస్ఃభువనగిరి మున్సిపాల్ పరిదిలోని 19వ వార్డుకు నిధులను కేటాయించాలని స్దానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కోరారు.ఈ సందర్బంగా ఆదివారం హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంనకు కౌన్సిలర్ వడిచెర్ల లక్ష్మి కృష్ణ యాదవ్ ఆద్వర్యంలో కలసి ఎమ్మెల్యేను సన్మానించుకుని,తమ వార్డుకు నిధులను కేటాయించి,అబివృద్ధి చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో కాంగ్రేస్ నాయకులు తాడూరి నరసింహ,తాడూరి మల్లేష్,దాసరి కుమార్ పాల్గోన్నారు.



# 1993-94 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమేళనం



చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃమున్సిపాలిటి పరిదిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1993-94 విద్యా సంవత్సరంనకు సంబందించిన పూర్వ విద్యార్థులు ఆదివారం ధర్మోజిగూడెం వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు.ముందుగా అప్పటి తమకు చదువులు నేర్పించిన గురువులు పాండురంగ విట్టల్,అంజయ్య,ప్రసాద్‌రావు,రంగారావు,ధనంజయ్యలను ఘనంగా సన్మానించుకున్నారు.ఈ సందర్భంగా అప్పటి గురువులు మాటలాడుతు తాము చదువు చేప్పితే ఆనాటి విద్యార్థులు అయా రంగాలలో ఉన్నత పదవులలో స్దిరపడి మాపై ఇంత ప్రేమను చూపడం,తాము నేర్పించిన విద్యకు గుర్తు అని తెల్పారు.ఈ పాఠశాలకు,తమకు వారిని కన్న తల్లింద్రులకు మంచి పేరు తీసుకు వచ్చినందుకు వారు మాకు ఇచ్చే గౌరవం చాలా గొప్పది అని తెల్పారు.అదేవిదంగా తమ పిల్లలను కూడ ఉన్నత చదువులు చదివించి ఉన్నత స్దానంలో నిబెట్టాలని దీవించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఒకరినోకరు చూసుకుని ఆనందపడినారు.30 సంవత్సరాలు తరువాత తిరిగి అందరం కలుసుకున్నందుకు ,రాబోయో రోజులలో కూడ అందరం కలవాలని కోరుకున్నారు.చిన్ననాటి అల్లర్లను నేయరవేసుకున్నారు. ఆనాడు చేసిన చిలిపి చేష్టలను గుర్తుకు చేసుకుని ఆనందపడినారు.మరల తాము ఆనాటి చిన్నపిల్లలు లాగున ఉంటే బాగుందునోమో అని తలంచినారు.అనంతరం ఆటపాటలతో గడిపినారు.ఈ కార్యక్రమములో దండ అరుణ్ కుమార్,బోనకుర్తి కిషోర్, బడుగు జయప్రకాశ్,గోశిక కరుణాకర్,ఉడగు మల్లేష్ గౌడ్, బాలకృష్ణ, కాల్వేషర్,కవిత సుమతి,యమున,జ్యోతి తదితరులు పాల్గోన్నారు.

# స్వర్ణగిరిలో గో పృష్ట దర్శనం చేసుకున్న భక్తులు



భువనగిరి మేజర్‌న్యూస్ఃఅఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఉదయం 5 గంటలకు వేద పండితులు సుప్రభాత సేవను నిర్వహించారు.అనంతరం లక్ష్మీ అమ్మవారు కొలువై ఉన్న గో పృష్టను భక్తులు అధిక సంక్యలో పాల్గోని దర్శనం చేసుకున్నారు.స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మాఢవీధుల ప్రదిక్షణతో అర్చకులు మేళతాల మధ్య స్వామి వారికి పలురకాల పూలవండలతో తోమాల సేవను ఘనంగా నిర్వహించారు.6 గంటలకు స్వామి వారికి సువర్ణ బిందె తీర్థ కార్యక్రమమును అర్చకులు వేద మంత్రాలతో నిర్వహించారు. ఉదయం 7 గంటలకు వేయి నామాలను పటిస్తూ స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చనను నిర్వహించారు.సహస్ర నామార్చన అనంతరం సుదర్శన నరసింహ వాహనం నిర్వహించారు.స్వామి వారు కళ్యాణ రాముడు సేవలో మేరిసారు.ఈ కళ్యాణోత్సవం దేవ దేవుని కమనీయ దర్శనం భక్తులను మంత్రముగ్ధులను చేసినదని.ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనంపైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య మంగళ మూర్తులను మణిమయ వజ్ర శోభిత స్వర్ణ ఆభరణలను,సుతంధ భరిత పుష్పాలను ,పట్టు పీతాంబరాలతో దేదేప్యమాన్యంగా ఆలంకరించి కొలువు తీర్యారు.అభయ అర్చకులు సాంప్రదాయంలో స్వామి అమ్మవార్లకు కళ్యాణమహోత్సవంను నిర్వహించి ఆనంద కర్పూర హరతులు సమర్పించారు.స్వర్ణగిరిలో ఆదివారం సుమారుగా 4000 మంది అన్నప్రసాదం స్వీకరించారు.సాయంత్రం 5.30 గంటలకు స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామి వారిని మాడ వీధులలో ఊరేగిస్తూ భక్తులందరు గోవింద నామాలను పటిస్తూ,మేళాతాల మధ్య వేద మంత్రోచ్చా రణలతో స్వర్ణగిరీశునికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.

# పేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎస్‌సివిఎన్ ఫౌండేషన్



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః మండల పరిధిలోని కొత్తబావి గ్రామానికి చెందిన దోమలి పద్మ ఇటీవల మృతి చెందడంతో ఆమె ముగ్గురు పిల్లలు అనాథలుగా మారారు. విషయం తెలుసుకున్న నల్గొండ జిల్లాకు చెందిన ఎస్‌సివిఎన్ ఫౌండేషన్ నిర్వాహకులు ఆదివారం కొత్తబావి గ్రామంలో వారి ఇంటికి వెళ్లి 13000 రూపాయలు, 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు. తల్లిదండ్రులు ఇద్దరు చనిపోవడం బాధాకరమని కుటుంబానికి చేయూతగా ప్రతి ఒక్కరు ఉండాలని ఫౌండేషన్ నిర్వాహకులు చైర్మన్ రాకేష్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో దిలీప్ నజీర్, నాగరాజు, నగేష్, జగదీష్, రాము, నిరంజన్, వెంకటయ్య, పాల్గొన్నారు.

### ఉద్యమ కారులను గుర్తించాలని

# డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు వినతి పత్రం





వలిగొండ మేజర్ న్యూస్ః అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని రాష్ట్ర కమిటీ అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని వలిగొండ మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌కు వినతి అందజేశారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన వహించగా, ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించాలని ఈ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మాణం పెట్టాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలంతోపాటు 25 వేల రూపాయల పెన్షన్ మిగతా రాయితీలు కల్పించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమ కారుల నాయకులు శీలం స్వామి రాష్ట్ర మహిళా బాకారం లావణ్య జోగు అంజయ్య, మల్లం వెంకటేశం, గంధమల్ల మల్లమ్మ, ఐటిపాముల పుష్ప, సిరిపంగి, గణేష్, ఈతప మల్లేశం, నందనం శ్రీను, పబ్బు, స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన పూర్వపు విద్యార్థులు

గుండాల మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం పెద్దపడిశాల గ్రామంలోని జెడ్పిహెచ్‌ఎస్ ప్రభుత్వ పాఠశాలలో 2001-2002 పదో తరగతి చదివినటువంఇ పెద్ద పడిశాల గ్రామానికి చెందిన రావుల మధుసూధన్ తండ్రి యాదగిరి అకాల మరణానికి చింతిస్తూ 2001-2002 పదో తరగతి మిత్రులు తమ తోటి మిత్రునికి 17000 రూపాలయ ఆర్థిక సాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో (టిజెయు) తెలంగాణ జర్నటిస్టు యూనియన్ అడ్డగూడూర్ మండల అధ్యక్షుడు చింత సుధాకర్, అంబటి, వేణు, అంబటి సమ్మయ్య, సుక్క సోమయ్య, ఆకుల మహేందర్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఫంక్షన్‌హాల్ నిర్వాహకుల నిర్లక్ష్యంతో మైనర్ బాలుడి మృతి

### నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ వైర్ల వల్ల కరెంట్ షాక్‌తో మృతి



కొండమల్లేపల్లి మేజర్ న్యూస్ః మండల కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డు నందు గల అంబేద్కర్ నగర్‌కు చెందిన పర్వతం శివ(16) తండ్రి పర్వతం వెంకటయ్య-భాగ్యమ్మల కుమారుడు పట్టణంలోని శ్రీ క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాడు. ఆదివారం రోజు సెలవు దినం కావడంతో తన మిత్రుడితో కలిసి చిలకమర్రికి సమీపంలోని సంజీవని ఎడ్యుకేషనల్ సొసైటీ దగ్గర గల ఫంక్షన్ హాల్లో ఎలక్ట్రికల్ వర్క్‌కు సంబంధించిన పనులకు వెళ్లాడు. అక్కడ ఉన్న నిర్లక్ష్యంగా వదిలేసిన విద్యుత్ వైర్లు తగిలి కరెంట్ షాక్‌తో స్పృహ కోల్పోయాడు. చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు తెలిపారు. పేదరికంతో కూలీ పనులకు వెళుతూ కుటుంబ జీవనం సాగిస్తూ పిల్లలను చదివించుకుంటున్నానని కొడుకు ఉన్నత చదువులు చదివి తమకు ఆసరాగా ఉంటాడు అనుకుంటే కండ్ల ముందే విగత జీవచ్ఛవంలా పడి ఉండటం చూసీ కన్నీటి పర్యాంతమయ్యారు.

### దివిస్ ఆధ్వర్యంలో మండలంలో

# ఆర్వో వాటర్ ప్లాంట్లు ప్రారంభం

### వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

వలిగొండ మేజర్ న్యూస్ః మండల పరిధిలోని పహిల్వానపురం రెడ్లరేపాక గోలిగూడెం పులిగిల్ల మునగాల తుర్కపల్లి గోప్రాజుపల్లి గురునాథ్ పల్లి గ్రామాలలో దివిస్ లేబోరేటరీస్ లిమిటెడ్ వారి సౌజన్యంతో 28 లక్షల 22 వేల ఎనిమిది రూపాయలతో 6 ఆర్వో వాటర్ ప్లాంట్లను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివిస్ లేబోరేటరీస్ వారు పరిసర ప్రాంతాల గ్రామాల అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నందుకు వారిని అభినందిందగ్గ విషయమని ఆయన అన్నారు. అంతేకాకుండా వలిగొండలోని 6 గ్రామాలలో ఆర్వో వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేసి ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడం ద్వారా ఎంతో మేలు చేస్తున్నారని దివిస్ యజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నూతి రమేష్ రాజ్, జిల్లా డిసీపీ ఉపాధ్యక్షులు వాకిటి అంనతరెడ్డి, మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య నాయకులు గరిసె రవి, కుంభం విద్య సాగర్ రెడ్డి, కుంభం వెంకట్ పాపిరెడ్డి దివిస్ ప్రతినిధులు ఎస్ సాయి కృష్ణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవాతత్పరుడు కీర్తి శేషులు తుమ్మల నరసయ్య

### జీవితాంతం ప్రజల సేవకే

### తుమ్మల సంతాప సభలో ఎమ్మెల్యే కుంభం

వలిగొండ మేజర్ న్యూస్ః కీర్తిశేషులు తుమ్మల నరసయ్య నిస్వార్ధ సేవ తత్పరుడని, జీవితాంతం ప్రజాసేవకు అంకితం చేసిన గొప్ప వ్యక్తి ఆయన అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నర్సాయిగూడెం, ఆరూరు గ్రామాలలో వలిగొండ మాజీ ఎంపీపీ, ఆరూరు మాజీ సర్పంచ్ తుమ్మల నరసయ్య విగ్రహాలను ఆవిష్కరించిన అనంతరం బండారు నరసింహారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సంతాప సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు కలిగిన గొప్ప నాయకుడు తుమ్మల నరసయ్య అని, జీవితాంతం ప్రజాసేవకే అంకితమై పదవులకే వన్నె తెచ్చిన గొప్ప నాయకుడని ఆయన ఆశాయ సాధనకు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు కంకణ బద్దులై కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి నూతి రమేష్ రాజ్, జెడ్పిటిసి వాఇకటి పద్మా అనంత రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి బాతారాజు ఉమా బాల నరసింహ, కాంగ్రెస్ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కంకల కిష్టయ్య, చిట్టెడి జనార్ధన్ రెడ్డి, చిట్టెడి లక్ష్మి నరసింహ రెడ్డి, రేపాక ప్రదీప్ రెడ్డి, బత్తిని తింగయ్య, గరిసె రవి, బత్తిని సహదేవ్, తుమ్మల శ్రీనివాస్, తుమ్మల సంతోష్, కసిరబోయిన లింగయ్య, బద్దం సంజీవరెడ్డి, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య



# ఘనంగా శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ బోనాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ దేవి,పోచమ్మ దేవి,ఎర్ర పోచమ్మ దేవి బోనాల జాతర ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పోతురాజుల విన్యాసాలతో ఆటపాటలతో బోనాలు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లమ్మ దేవి దేవాలయ ఆలయ చైర్మన్ చెరుకు నర్సింహా, పోచమ్మ దేవి ఆలయ చైర్మన్ గురు బిక్షపతి,వైస్ చైర్మన్ కొమ్ము లక్ష్మణ్, పెద్దల ముత్యాలు, ప్రధాన కార్యదర్శి కరగళ్ల రాజు, డైరెక్టర్లు గురు దానయ్య, నల్ల బాలయ్య, పోతగాళ్ల నర్సింహా,పెద్దల శ్రీను,కుక్క కృష్ణ,ఏడ్ల లింగస్వామి, ఎర్ర కిష్టయ్య, మూటపురం కుమార్,మధిర నరేష్,చెరుకు రాము, పోతగాళ్ల లక్ష్మమ్మ, కుక్క పార్వతమ్మ, పెద్దల సుధాకర్,మాజీ చైర్మన్ లు పెద్దల నర్సింహా, కుక్క మారయ్య, పెద్దల చిన్న యాదయ్య,పోతగాళ్ల బాల్ రాజు, కరగాళ్ల కుమార్, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో కాలిపోయిన ఇళ్లను పరిశీలించి, కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వవిప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఆదివారం మూడు బాధిత కుటుంబాలను ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ సభ్యుడు బీర్ల ఐలయ్య పరామర్శించారు. మందనపల్లి గ్రామంలో రెండు ఇల్లు విద్యుత్ షాక్‌తో దగ్ధం కావడంతో బాధితులైన జువ్వ గాని పారిజాత భాస్కర్ గౌడ్, కోటగిరి పుష్పమ్మ కుటుంబాలను, అదే గ్రామంలోని మావూరం కృష్ణ రెడ్డి అనారోగ్యంతో బాధపడు తుండగా వారి కుటుంబాలను పరామర్శించారు, కాలిపోయిన ఇళ్లను పరిశీలించి ఆర్థిక సహాయం అందజేశారు. ప్రభుత్వం నుండి కూడా సహాయం అందిస్తామన్నారు.

# కోదాడ బస్టాండ్‌కు ఉత్తమ అవార్డు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ బస్టాండ్‌కు ఉత్తమ అవార్డు లభించింది. ఈ మేరకు శనివారం కార్యక్రమంలో ఈడి పురుషోత్తం నాయక్ చేతులమీదుగా కోదాడ డిపో అధికారులు సిబ్బంది అవా ర్డును అందుకున్నారు. అదేవిధంగా రీజినల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కోదాడ డిపో ఉద్యోగులను సన్మానించి మాస పురస్కార అవార్డు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ రాజశేఖర్, డిపో మేనేజర్ డి.శ్రీహర్ష, అసిస్టెంట్ మేనేజర్ టి.నాగశ్రీ, రాజేష్ పాల్గొన్నారు.

# వేరు వేరుగా ప్రముఖుల పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఐన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్న ఆర్టీసీ ఎండీ వి.సజ్జనార్. ఐపీఎస్ వారికి మొదటగా ఆలయ సంప్రదాయం ప్రకారం ప్రత్యేక స్వాగతం పలికి ఆశీర్వచనం చేసిన ఆలయ అర్చకులు, స్వామివారి లడ్డు ప్రసాదం అందజేసిన ఆలయ ఈవో భాస్కర్ రావు. అదేవిధంగా వేరుగా పటేల్ రమేష్ రెడ్డి, తెలంగాణ టూరిజం కార్పొరేషన్, ఛైర్మన్ కుటుంబ సమేతంగా నారసింహస్వామివారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు సాగునీటిని విడుదల చేయాలి

## రైతు రుణమాఫీ, రైతు భరోసా నిధులు తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలి

### రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్



కోదాడ, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ ఎడమ కాలువకు ప్రభుత్వం సాగునీటి ని విడుదల చేయాలని రైతు సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు. ప్రసాద్, సిపిఐ మండల కార్యదర్శి బత్తినేని. హనుమంతరావులు డిమాండ్ చేశారు. ఆదివారం కోదాడ పరిధిలోని తమ్మరలో జరిగిన సమావేశంలో రైతులతో కలిసి మాట్లాడారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా నిండడంతో తక్షణమే రైతులకు సాగునీటిని విడుదల చేస్తే నారుమల్లు పోసుకొని పంటలు పండించేందుకు వీలుంటుంది అన్నారు. అదేవిధంగా ఎటువంటి ఆంక్షలు లేకుండా, రేషన్ కార్డుతో సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రైతు భరోసా నిధుల కోసం గ్రామంలో రైతులందరూ పెట్టుబడి సాయం కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వం వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా నిధులను విడుదల చేయాలన్నారు. ఈ సమావేశంలోతమ్మర కార్యదర్శి మాతంగి. ప్రసాద్,బత్తినేని. శ్రీను, కమతం కుటుంబరావు, మాతంగి రమేష్, కొండ కోటేశ్వరరావు, అల్వాల గురవయ్య, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బైకుల్లో పెట్రోలు అపహరణ

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ నియోజకవర్గ పరిధిలోని చిలుకూరు మండల కేంద్రంలో 8 ద్విచక్ర వాహనాల్లోని పెట్రోల్ దొంగలించిన సంఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. చిలుకూరు బస్టాండ్ సెంటర్లో ఉన్న మూడు ఇండ్లలోని ఎనిమిది ద్విచక్ర వాహనాలలో పెట్రోల్ దొంగతనం జరిగింది. లేచి బైకులు తీసి స్టార్ట్ చేసే సమయంలో ఎంతకిస్తాడు కాకపోవడంతో అపారన గుర్తైనట్లు బాధితులు గుర్తించారు. ఈ విషయమై బాధితులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

# ఫోటో టెక్ ఎగ్జిబిషన్‌కు తరలిన ఫోటోగ్రాఫర్లు



కోదాడ, మేజర్‌న్యూస్ : హైదరాబాదులోని కేబీఆర్ కన్వెన్షన్‌లో జరుగుతున్న ఫోటో టెక్ ఎగ్జిబిషన్‌కు ఆదివారం కోదాడ నుండి ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకొని వృత్తిలో రాణించేందుకు,మార్కెట్‌లోకి ఎప్పటికప్పుడు వస్తున్న టెక్నాలజీని గమనించి ముందుకు సాగితేనే మనుగడ సాధ్యమన్నారు.ఈ సందర్భం గా ఎగ్జిబిషన్‌లో ప్రముఖ అంతర్జాతీయ కంపెనీల ఆల్బమ్ డిజైనింగ్ మోడల్స్, ఫోటో, వీడియో కెమెరా పరికరాలు లైటింగ్‌కు సంబంధించిన ప్రదర్శన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్లు జెమినీ నరేష్ సప్తగిరి, లక్ష్మణ్, నరేష్, ఉపేందర్, స్వామి, వర్మ, సాదిక్, నరేందర్ పాల్గొన్నారు.

# అనాధాశ్రమానికి చేయూతనివ్వాలి

## ఉపముఖ్యమంత్రికి వినతి



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడ పరిధిలోని అశోక్ నగర్‌లో గల శనగల రాధాకృష్ణ మానసిక దివ్యాంగుల స్వచ్ఛంద సేవా సంస్థకు చేయూత నందించి ఆదుకోవాలని ఆ సంస్థ నిర్వాహకులు శనగల జగన్మోహన్ ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను ఆదివారం హైదరాబాదులోని ప్రజాభవన్‌లో కలసి విజ్ఞప్తి చేసినట్టు ఆశ్రమ నిర్వాహ కులు జగన్మోహన్రావు తెలిపారు. ఆశ్రమంలో ఉంటున్న అనాధల సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. గత 15 సంవత్సరాలుగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొం టూ దాతల సహకారంతో సేవా సంస్థను నిర్వహిస్తున్నామన్నారు. ఆశ్రమంలో అనా థలు, దివ్యాంగులు ఆశ్రయం పొందుతున్నారని వారికి ఆధార్ కార్డులు లేకపో వడంతో పెన్షన్లు ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. కోదాడలో తమ సంస్థకు స్థలం కేటాయించి భాను నిర్మాణానికి సహకరించాలని కోరారు.

# బిజెపి ఓబీసీ జిల్లా కార్యవర్గ సభ్యులుగా తాడూరి రాజ్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రిభువనగిరి జిల్లా బిజెపి ఓబీసీ కార్యవర్గ సభ్యులుగా జిల్లా కేంద్రంనకు చెందిన తాడూరి రాజ్ కుమార్‌ను నియమిస్తు ఆదివారం ఓబీసీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీ నారాయణ గౌడ్ ఉత్తర్వులను అందజేసారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాటలాడుతు తనపై నమ్మకంతో ఈ పదవిని ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులుకు ధన్యవాదంలు తెల్పారు.ఓబీసీలను ఏకం చేసి బీజేపీ బలోపేతంనకు కృషి చేస్తానని తెల్పారు.

# పెన్షన్ ఇప్పించండి సారు

## మానసిక వికలాంగుని ఆవేదన



అనంతగిరి, మేజర్‌న్యూస్: మండల పరిధి లోని వాయిల సింగావరం గ్రామనికి చెందిన బొజ్జా చిన వెంకటి కుమారుడు బొజ్జ గోపి పుట్టుకతో శారీరక మానసిక అంగ వైకల్యం తో పుట్టాడు.గోపి పెద్ద వాడైన మానసిక వికలాంగుడు కావడం తో కూలి నాలి చేసి తల్లి దండ్రులు సాదుతున్నారు.వికలాంగుని పోషణ తో పాటు మందుల ఖర్చులు తల్లి దండ్రులకు భారంగా మారాయి.కాగా గోపి కి అర్హుడైనప్పటికి నేటివరకు వికలాంగుల పించన్ మంజూరు కాలేదు. ఇప్పటి కైనా అధికారులు స్పందించి గోపికి వికలాంగుల పించన్ మంజూరు చేయాలని కోరుతున్నారు.

# విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



నడిగూడేం,మేజర్‌న్యూస్:మండల కేంద్రం లో మాజీ వార్డు సభ్యులు వల్లపు శ్రీనివాస్ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసారు.ఈ సంధర్బంగా గుంజా వెంకన్న ను పలువురు అభినందించారు.ఈకార్యక్రమం లొ పెద్ద గుంజా వెంకన్న,చిన వెంకన్న,పల్లపు నాగరాజు,దేవరంగుల రాము,ఎల్లయ్య,గుంజా మురళి,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మండల ఆర్ ఎంపిలు, పిఎంపిల నూతన కమిటీ ప్రమాణ స్వీకారం





చివ్వెంల మేజర్ న్యూస్ః గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు వైద్య సేవలు అందించాలని రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు సత్యనారాయణ అన్నారు. మండలంలోని ఉండ్రుగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామి టెంపుల్‌లో ఆదివారం రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా చివ్వెంల మండల ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యుల నూతన సంగః ఎన్నిక ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యాక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మండల సంఘ గౌరవ అధ్యక్షులుగా మొగదాల నాగరాజు, అధ్యక్షులుగా సొల్లేటి సత్యనారాయణ చారి, ప్రధాన కార్యదర్శి గుడిసె రామకృష్ణ, ఉపాధ్యక్షులు సైదులు, కోశాదికారి చింతల వేలాద్రి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉపేందర్ ఈసీ మెంబర్స్‌గా మొలుగూరి అశోక్, మైబెల్లీ శోభన్, శ్రీను, సతీష్, రమేష్ ఎన్నికయ్యారు. ఈ ప్రమాణ స్వీకారానికి రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పొనుగోటి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి గుణగంటి వెంకన్న గౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దంతగాని రవిబాబు, అన్ని గ్రామాల వైద్యులు హాజరయ్యారు.

# ఆర్థిక సాయం అందజేసిన గౌటే లక్ష్మణ్

రాజాపేట మేజర్ న్యూస్ః రాజాపేటలో ఇటీవల మరణించి తాళ్లపల్లి ఎల్లమ్మ కుటుంబాన్ని ఆదివారం గౌటే లక్ష్మణ్ పరమార్శించి 50 కిలోల బియ్యాన్ని ఆర్థిక సహాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో పూసరాజు, వరిమడ్ల కనకయ్య, గుర్రం శ్రావణ్, గౌటే ప్రశాంత్, గౌటే భాస్కర్, గౌటే కృష్ణ, అరుణ్, దారుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి

## ఎస్ఎఫ్ఐ డిమాండ్



దేవరకొండ మేజర్ న్యూస్ః భారత విద్యార్థి ఫెడరేషన్ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మండల దేవరకొండ కేంద్రంలోని పలు విద్యాసంస్థలు ఎస్ఎఫ్ఐ సభ్యత్వం నిర్వహించి ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యపై దృష్టి కేంద్రీకరించాలని అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యా కమీషన్‌పై విద్యా విధానంపూ మేధావులతో చర్చ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రాథమిక విద్యను అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందించాలని ప్లే స్కూల్స్‌లాగా అంగన్వాడీ కేంద్రాలుగా మార్చి కేజీ నుండి మూడో తరగతి వరకు అందించి తద్వారా 4 నుంచి 10 వ తరగతి వరకు సెకండ్ విద్యను సెమీ రెసిడెన్షియల్ విద్యావిధానం ద్వారా ప్రభుత్వం విద్యను అందించాలనే నిర్ణయం ప్రభుత్వ విద్యను పూర్తిగా నష్టం చేసే విధంగా ఉందని అన్నారు. తక్షణమే ఈ ఆలోచనను విరమించుకోవాలని రాష్ట్రంలో ప్రైమరీ విద్యా విధానాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైమరీ ఎడ్యుకేషన్‌లో తెలుగుతోపాటు ఇంగ్లీష్ మీడియంను ప్రవేశపెట్టి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షులు రమావత్ లక్ష్మణ్, రాహుల్, శ్రవణ్, రాకేష్, మనోజ్, మేఘన, సంధ్య, స్వాతి, యాదమ్మ, జ్యోతిర్మయి, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో దోమల నివారణ చేసి విష జ్వరాలను కట్టడి చేయాలి

## ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడటౌన్ మేజర్ న్యూస్ః శనివారం మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ అధికారులతో మిర్యాలగూడ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ పట్టణంలో డ్రైనేజ్ సమస్యల అధికంగా ఉన్న వార్డులో ప్రతిరోజు శుభ్రపరచాలి అలాగే ఎప్పటికప్పుడు సానిటైజేషన్ చేస్తూ దోమలను పూర్తిగా కట్టడి చేసి డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలను పూర్తిగా కట్టడి చేయాలని సూచించారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ప్లాస్టిక్ కవర్ల నియంత్రణ కార్యక్రమం, వన మహోత్సవం, 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

చౌటుప్పల్ మేజర్‌న్యూస్ఃఆదివారం చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ రోడ్డులో లయిన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య శిబిరంను నిర్వహించారు.ఈ సందర్భంగా ఈ వైద్య శిబిరంలో సమాచార హక్కు రక్షణ చట్టం-2005 యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బెటి శేఖర్ కూడ కంటి చూపును



చూపించుకోవడం జరిగినది.అనంతరం దబ్బెటి శేఖర్ మాటలాడుతు ఇలాంటి ఉచిత కంటి వైధ్య శిబిరాలను ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఎంతటానో ఉపయోగపడుతుందని తెల్పారు.ఈ అవకాశంలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ ఉచిత కంటి వైధ్య శిబిరాలను అయిన్స్ క్లబ్ ఆఫ చౌటుప్పల్ సేవా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాశ్ గుప్తను రాబోయో రోజులలో మరిన్ని ఉచిత కంటి వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు సేవ చేయాలని కోరారు.ఈ కార్యక్రమములో డా॥సంధ్యారాణి,ట్రస్ట్ సభ్యులు పాష,శ్రీనివాస్,ప్రజలు పాల్గోన్నారు.

# గొల్లకురమల సంక్షేమానికి రాష్ట్ర బడ్జేట్‌లో నిధులు ఇవ్వాలి

## - మద్దెపురం రాజు



గుండాల, మేజర్‌న్యూస్ ః గొల్లకురమలకు రాష్ట్ర బడ్జేట్‌లో నిధులు కేటాయించాలని, గొర్రెలను పంపిణీ చేయాలని యాదాద్రిభువనగిరి జిల్లా గొర్రె ముకల పెంపకం దారుల సంఘం జిల్లా కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఆదివారం మండల జర్నలిస్టు సమావేశంలో మాటలాడుతు గత బడ్జేట్‌లో గొల్లకురమలకు నిధులు కేటాయించాలని,ఎన్నికల ముందు అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెలను పంపిణి చేస్తామని చెప్పి నేటికి గొర్రెలను పంపిణి చేయడంలేదని అన్నారు.కాని కాంగ్రేస్ ప్రభుత్వం గిల్లకురమలకు మొండి చేయ్యి చూపించినదని తెల్పారు.కార్పోరేషన్‌కు రూ॥50కోట్లు కేటాయించినప్పటికి అవి ఎలా ఖర్చు చేస్తారో చేప్పలేదని తెల్పారు.పశుసందర్దక శాఖకు 1,980కోట్లు కేటాయించినట్టు చూపెట్టినారు కాని అవి పశుసంవర్దక శాఖలో పని చేస్తుతన్న సిబ్బంది జీత భత్యాలకు మిగిలినవి వెటర్నరీ యూనివర్శిటికి,శాఖలోని సాధారణ నిర్వహణ ఖర్చులకు పశువుల మందుల కొనుగోళ్ళు కూడ ఈ నిధులు సరిపోవు అని తెల్పారు.కొత్త పశువుల కొనుగోళ్ళుకు,నూతన దవఖానాల నిర్మాణాలకు నిధులు కేటాయించలేదు. ఇప్పటికైన ప్రభుత్వం నిధులను కేటాయించాలని డిమాండ్ చేసారు.లేనిచో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమములను నిర్వహిస్తామని హెచ్చరించారు.

# బాధిత కుటంబాలకు పరామార్శ ఆర్థిక సహాయం అందజేత

## ఎమ్మెల్యే మందుల సామేల్



నాగారం మేజర్ న్యూస్ః నాగారం మండలం బంగ్లా గ్రామానికి చెందిన బర్రి బుచ్చిరెడ్డి మరణించగా వారి చిత్ర పటానికి ఆదివారం స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరవార్శించి 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి అదేవిధంగా పసనూర్ గ్రామానికి చెందిన అంబటి వెంకటయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరమార్శించి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించి ప్రగాఢ సానుభూతి సంతాపం వ్యక్తం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు మండల పార్టీ అధ్యక్షుల తొడుసు లింగయ్య, జాజుల వీరయ్య, వెంకటభిక్షం, భయ్యం వెంకన్న, నరిసింహారెడ్డి, దశరథ, పంది శ్రీను, పొదిల నరేష్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరలు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌ని జయించి..! శిశువుకు జన్మనిచ్చిన యువతి

- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బాధితురాలికి గర్భం.. శిశు జననం,
- క్యాన్సర్ చికిత్స అనంతరం మహిళకు గర్భం,
- 37 వారాల తర్వాత పూర్తి ఆరోగ్యంతో పుట్టిన పాప,



హైదరాబాద్, మేజర్ న్యూస్: సాధారణంగా క్యాన్సర్ బాధితులకు జీవితమే అంధకార బంధురంగా ఉంటుంది. అందు లోనూ గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ వచ్చిందంటే, ఆ తర్వాత ఇక గర్భం దాల్చడం, పిల్లలు పుట్టడం అనే ఆశలే వదిలేసుకోవాల్సి వస్తుంది. ఉమ్మడి పశ్చిమగోదా వరి జిల్లా తణుకుకు చెందిన 27 ఏళ్ల యువతికి గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చినట్లు తెలిసింది. దాంతో వాళ్లు గర్భసంచి తొలగించుకునేందుకు హైదరాబాద్లోని కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి వచ్చారు. ఇక్కడ ఆమెకు కౌన్సెలింగ్, చికిత్స చేసిన సీనియర్ కన్సల్టెంట్ గైనకాలజిస్టు, రోబిటిక్,లాపస్కోపిక్ సర్జన్ డాక్టర్ వసుంధర చీవురుపల్లి ఇందుకు సంబంధించిన వివరాలు తెలియజేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన మౌనిక అనే 27 ఏళ్ల యువతికి తొలుత ఒకసారి గర్భం వచ్చింది. కానీ కొన్నాళ్ల తర్వాత లోపలున్న శిశువుకు ఆరోగ్యపరమైన సమస్యలు తలెత్తడంతో స్థానికంగా తప్పనిసరై గర్భస్రావం చేయించాల్సి వచ్చింది. కొన్నాళ్ల తర్వాత మౌనిక ఆరోగ్యం బాగోలేదని పరీక్ష చేయించుకోగా, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వచ్చినట్లు గుర్తించారు. దాంతో తప్పనిసరిగా ఆమెకు గర్భసంచి తొలగించాలని అక్కడి వైద్యులు చెప్పారు. కిమ్స్ కడల్స్ సికింద్రాబాద్ ఆస్పత్రిలో ఆ శస్త్రచికిత్స చేయించుకోవాలని భావించి, ఇక్కడకు వచ్చారు. క్యాన్సర్ ఉన్నంత మాత్రాన గర్భసంచి తొలగిస్తే, తర్వాత ఇక జీవితాంతం పిల్లలు పుట్టే అవకాశం ఉండదు. గర్భసంచి తొలగించకుండానే క్యాన్సర్ చికిత్స చేయొచ్చని, ఆ తర్వాత పిల్లలను కూడా పొందవచ్చని వివరించాము. క్యాన్సర్ ఇతర ప్రాంతాలకు విస్తరించకపోవడం వల్ల పిల్లలు పుట్టే అవకాశం నూరుశాతం ఉంటుందని, నిరాశ చెందక్కర్లేదని కౌన్సెలింగ్ చేశాము. అలా రెండు మూడు సార్లు కౌన్సెలింగ్ చేసిన తర్వాత అప్పుడు వాళ్లు సమాధానపడి, చికిత్సకు సిద్ధమయ్యారు. ముందుగానే పిండాలను (ఎంబ్రియో) సేకరించి, వాటిని ఫ్రీజ్ చేసిన తర్వాత అప్పుడు క్యాన్సర్ శస్త్రచికిత్స ప్రారంభించాము. క్యాన్సర్ ఉన్న ప్రాంతాన్ని జాగ్రత్తగా గుర్తించి, దాన్ని మాత్రమే తొలగించాము. గర్భసంచికి కూడా కుట్లు వేశాం. తొలగించిన ప్రాంతానికి బయాప్సీ చేయించగా క్యాన్సర్ అక్కడ మాత్రమే ఉందని, ఇతర ప్రాంతాలకు వ్యాపించలేదని నిర్ధారణ అయ్యింది. క్యాన్సర్ చికిత్స పూర్తయిన తర్వాత ఫ్రీజ్ చేసిన రెండు పిండాలను గర్భసంచిలో ప్రవేశపెట్టాము. రెండూ ఫలదీకరణం చెందాయి. అయితే, కుట్లు వేయడం వల్ల గర్భసంచి రెండు పిండాలను మోసే పరిస్థితి ఉండకపోవచ్చని ముందుజాగ్రత్తగా ఒక పిండాన్ని తీసేయాల్సి వచ్చింది. మిగిలిన ఒక పిండాన్నే కొనసాగించాము. మధ్యలో కూడా ఎందుకైనా మంచిదని క్యాన్సర్ పరీక్షలు, ఇతర పరీక్షలు చేశాము. 32 వారాల తర్వాత ముందుజాగ్రత్తగా లోపల శిశువుకు ఊపిరితిత్తులు బలంగా ఉండేందుకు ఇంజెక్షన్లు చేశాము. 34, 35 వారాల సమయంలోనే ప్రసవం కావచ్చని చూశాము గానీ, గర్భసంచి బాగానే ఉండటంతో వేచి చూశాము. సరిగ్గా 37 వారాల తర్వాత అంతా బాగుండటంతో ఆమెకు సిజేరియన్ శస్త్రచికిత్స చేశాము. పూర్తి ఆరోగ్యవంతమైన పాప పుట్టింది .పాప పుట్టిన తర్వాత, ఒకసారి క్యాన్సర్ వచ్చింది కాబట్టి తర్వాత ఇక ఇబ్బంది లేకుండా ఉంటుందని గర్భసంచి తొలగించాల్సిందిగా ఆ దంపతులు కోరారు. కానీ, సిజేరియన్ చేసిన సమయంలోనే హిస్టరెక్టమీ కూడా చేస్తే ఇబ్బందులు ఉంటాయి కాబట్టి, పైగా ఇప్పుడు క్యాన్సర్ సమస్య లేదు కాబట్టి అలాగే వదిలేయడం మంచిదని వారికి చెప్పాము. ఇప్పుడు తల్లీబిడ్డలు ఇద్దరూ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని డాక్టర్ చీవురుపల్లి వసుంధర తెలిపారు. ఒకానొక దశలో మేము అసలు పిల్లలు పుట్టే అవకాశం లేదనుకున్నాం. కానీ డాక్టర్ వసుంధర చీవురుపల్లి, కిమ్స్ కడల్స్ ఆస్పత్రి బృందం ఎంతగానో మాకు నచ్చజెప్పారు. ఇప్పుడు మాకు మంచి ఆరోగ్యకరమైన పాప పుట్టింది. మేమంతా ఎంతో సంతోషంగా ఉన్నాము. కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి, డాక్టర్ వసుంధర, ఆమె బృందానికి మేమెంతో కృతజ్ఞులై ఉంటామని మౌనిక భర్త మహేష్ చెప్పారు.

# ఘనంగా హెచ్ఎంఏటి భవనంలో డా.జి. రామచందర్ రావు స్మారకోపన్యాసం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : ప్రముఖ అల్లోపతి వైద్యుడు , కోరంటి హాస్పిటల్ పూర్వ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ డా.జి. రామచందర్ రావు స్మారకోపన్యాసాన్ని హోమియోపతిక్ మెడికల్ అసోసియేషన్ అఫ్ తెలంగాణ ( హెచ్.ఎం. ఎ .టి ) ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం జులై లో నిర్వహించే ఈ స్మారక ఉపన్యాసాన్ని హిమాయత్ నగర్ లోని హెచ్ఎమ్ఏటి భవనంలో స్థానిక జూపల్లి బాలమ్మ ఆడిటోరియం లో ప్రముఖ వైద్యులు ,విద్యార్థులు వైభవంగా జరిపి ఆయన సేవలను కొనియాడారు . ప్రొ. డా. జి. ఆర్ .మోహన్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాన్ని స్పాన్సర్ చేయగా , అసోసియేషన్ అధ్యక్షుడు డా. కె. గోపాలకృష్ణ స్వాగతోపన్యాసం తో వైద్యులను , వైద్య విద్యార్థులను ఆహ్వానించారు. ప్రధాన కార్యదర్శి డా. జి. దుర్గాప్రసాద్ రావు హెచ్.ఎం.ఎ.టి. లో నిర్వహించే వైద్య సేవలు , ఇతర కార్యక్రమాల గురించి ప్రసంగించారు. ఈసందర్భంగా ' బియాన్డ్ కన్వెన్షనల్ హోమియోపతిక్ ప్రిస్క్రిప్షన్ ' అనే అంశంపై ప్రముఖ హోమియో వైద్యులు , ఆయుష్ ( హోమియో ) పూర్వ అదనపు సంచాలకులు డా. శివశంకర్ కూనపరెడ్డి సవివరంగా ఉపన్యసించారు. డా. కె. గోపాలకృష్ణ , డా. వేణుగోపాల్ గౌరీ. డా. వివేక్ అరేటి , డా. జి. వెంకట రాఘవ , డా.హర్షిత ఊరే పానెల్ హోమియోపతి ప్రిస్క్రిషన్ మరియు ప్రాక్టీస్ కు సంబంధించిన అనేక అంశాలతో విపులంగా సంభాషించారు. డా. శివశంకర్ హోమియో వైద్యుడిగా తన 60 ఏళ్ల అనుభవంలో సాధించిన విజయాలను , ఎదోర్కున్న సవాళ్లను , అనేక సూచ నలతో సమాధానం ఇచ్చారు. ఈ కార్యక్రమం లో హెచ్.ఎం. ఎ.టి. గవర్నింగ్ సభ్యులు డా.మానిక్ ప్రభు , డా.గణేష్ ఆచారి , డా.ఆనంద్, డా.రఘురాం , డా.అన్నపూర్ణ , డా. గౌతం , డా. సాయి శృతి , స్పాన్సర్ – డా.జి.ఆర్.మోహన్ , డా. పద్మజ మోహన్ , ఇతర వైద్యులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# 'నేను శైలజామిత్ర అభిమానిని'-డా.కేవీ రమణాచారి



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : 'నేను శైలజామిత్ర ఫాన్ అని రిటైర్డ్ ఐఏఎస్ డా.కేవీరమణాచారి అన్నారు. జీవీఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్ అధ్యక్షులు గుదిబండి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో ప్రముఖ కవయిత్రి శైలజామిత్ర రాసిన 'జన్మంచడమే కవిత్వం' పుస్తకావిష్కరణ సభ డా.కేవీరమణాచారి క్యాంపు కార్యాలయంలో జరిగింది.డా.కేవీ రమణాచారి పుస్తకాన్ని ఆవిష్కరించి ప్రసంగించారు. సంవేదనా సంగమం తన కవిత్వానికి జీవం అని శైలజామిత్ర పేర్కొనడం ఈ పుస్తకానికి మూలమని అన్నారు. శైలజామిత్ర ఎప్పుడూ కొత్తగా ఆలోచిస్తారని అన్నారు.'అక్షర కాంతులతో చీకటిని వెలుగుగా మార్చుకుంటానని' కవయిత్రి తన కవిత్వం ద్వారా చెప్పారని అభినందించారు.కవిత్వ మహారాణి శైలజామిత్ర అని అన్నారుతమిళనాడులో ఉన్నట్లే మన కాలనీలకు, వీధులకు,ఆడిటోరియాలకు తెలుగుకవుల,రచయితల ,కళాకారుల పేర్లు ఉండాలని డా.కేవీ సూచించారు.సాహిత్యం,కళల వల్ల కొత్తవిషయాలు వెలుగులోకి వస్తాయని అవి సమాజ అభ్యున్నతికి దోహదపడతాయని అన్నారు.ప్రముఖసాహితీవేత్త సుధామ మాట్లాడుతూ సున్నితమైనదే కాని బలీయమైన కవిత్వాన్ని శైలజామిత్ర రాసారని అన్నారు. నైరూప్యస్వరూపంగా తనను తాను అంతర్ముఖం చేసుకుని భావాలకు ఆమె రూపకల్పన చేసారని అన్నారు. మూడుపదుల సాహితీప్రయాణంలో మానవీయ విలువలతో కవయిత్రి మంచి కవిత్వం రాసారని సుధామ పేర్కొన్నారు. సభకు అధ్యక్షత వహించిన డా.వోలేటి పార్వతీశం మాట్లాడుతూ అందరికి చూపు ఉన్నా ఏం చేస్తున్నామనేది ముఖ్యమని, జీవితంలోని సత్యాలను కవయిత్రి ఆవిష్కరించిన తీరును ఓలేటి ఎంతో ఆర్ద్రంగా వివరించారు. హైదరాబాద్ వచ్చాక తనకు పరిచమైన దిగ్గజాలైన పలువురు సాహితీవేత్తల స్ఫూర్తే తన సాహిత్య ప్రస్థానానికి పునాదిగా చేసుకున్నట్లు శైలజామిత్ర తెలిపారు. పుట్టిన బిడ్డ అమ్మ కడుపులో ఉన్న శిశువు అక్షరంలా ఉంటాడనే కొత్త అంశాన్ని ఆమె తెలిపారు. 'జీవీఆర్' తన సాహిత్యప్రయాణానికి దోహదపడటం పట్ల ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తలవంచుకునే ఏడ్చే స్త్రీ దుఃఖం వెనుక ఎంతో ఆర్ద్రత ఉంటుందనే భావనతోనే ముఖచిత్రం తయారమయ్యిందన్నారు.వ్యాఖ్యాన ప్రవీణ పెద్దూరి వెంకటదాసు, పొత్తూరి సుబ్బారావు, సీఎస్రాంబాబు, వంశీరామరాజు అతిథులుగా పాల్గొన్నారు. ఆర్.సైదులు జానపద గీతాలను పాడి అలరించారు.

# బోనాల సంబరాల్లో... జన సమితి ..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ఆషాడమాస బోనాలు చిహ్నమని తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య అన్నారు. ఆదివారం ఆషాడ మాస బోనాలను పుష్కరించుకొని ముషీరాబాద్ నియోజకవర్గంలోని పలు దేవాలయాలలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలకు బోనాల శుభాకాంక్షలు తెలియజేశారు. ముషీరాబాద్ మహంకాళి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎయిర్టెల్ రాజుతో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాగభూషణం గౌడ్ జన సమితి నాయకులు ఎస్ జస్వంత్ కుమార్, పి జయపాల్ రెడ్డి, స్థానిక బస్తీవాసులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.రాంనగర్ డివిజన్ జెమినీ కాలనీలోని పోచమ్మ దేవాలయంలో బోనాల వేడుకలలో తెలంగాణ జన సమితి హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నరసయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడిక్మెట్ డివిజన్ లక్ష్మమ్మ పార్థ సమీపంలోని నల్ల పోచమ్మ దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ లక్ష్మీనారాయణతో కలిసి జన సమితి నాయకుడు నరసయ్య బోనాల వేడుకలలో పాల్గొన్నారు. గాంధీనగర్ డివిజన్లోని సబర్మతి నగర్ వివిగిరి నగర్ అరుంధతి నగర్ బస్తీలలో పోచమ్మ దేవాలయాలను సందర్శించి బోనాల వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ హైదరాబాదు బ్రాండ్ ఇమేజ్ గా ఉన్న బోనాల వేడుకలను అంతర్జాతీయ స్థాయిలో నిలిచే విధంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని అన్నారు. తెలంగాణ సంస్కృతిని సాంప్రదాయాలను భావి తరాలకు అందించడానికి ఈ బోనాలను సజీవంగా నిర్వహించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి ముషీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ గాంధీ నగర్ డివిజన్ అధ్యక్షుడు జి రవీందర్ యాదవ్ కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య జన సమితి నగర బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్ ఉపాధ్యక్షుడు జైపాల్ రెడ్డి నగర కార్యదర్శి పులిపాటి సుధాకర్ అడిక్ మెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగీత కళాభారతి పురస్కారాల ప్రదానం

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ :తెలుగు విశ్వవిద్యాలయం వేదికపై స్వరభారతి ఫౌండేషన్ గురుపౌర్ణమని పురస్కరించుకుని గురుపూజోత్సవాన్ని నిర్వహించారు. గాడేపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యలో ఈ కార్యక్రమం జరిగింది. గీతసూర్దత్త, బీవీరమణమూర్తి, బి.జనార్ధన్,వీరభద్ర, కేశవ్దాస్, పద్మావతి, లను సంగీత కళాభారతి పురస్కారాలను ప్రదానం చేసారు.

# అంబరాన్నింటిన బోనాల సంబరాలు

**కుటుంబ సమేతంగా పోచమ్మ,కట్ట మైసమ్మ అమ్మ వార్లకు బోనాలు సమర్పించిన సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్**



నల్లకుంట, మేజర్ న్యూస్:అమ్మ వారి ఆషాఢ మాస బోనాల సంబరాలు ఆదివారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.నల్లకుంట, విద్యానగర్,గోల్నాక తదితర ప్రాంతాలలోని అమ్మ వారి ఆలయాలకు వేకువ జామునుంచే మహిళలు నెత్తిన బోనాలతో తరలి వచ్చి అమ్మ వార్లకు బోనాలు, సాకలు సమర్పించుకున్నారు.న్యూ నల్లకుంట, నర్సింహ్మ బస్తీ లోని పోచమ్మ దేవాలయం,పద్మ కాలనీ లోని కట్ట మైసమ్మ ఆలయం,విద్యానగర్ లోని నల్ల పోచమ్మ ఆలయాలలో కొలువైన అమ్మ వార్లకు సీనియర్ జర్నలిస్టు కట్టెల నర్సింగ్ రావు పటేల్ కుటుంబ సమేతంగా బోనాలు, సాకలు సమర్పించారు.సంప్రదాయబద్ధంగా తొట్టేల కట్టి మొక్కులు తీర్చుకున్నారు.సాయంత్రం అమ్మ వారి ఆలయాలకు పలహారం బండ్ల ఊరేగింపు కోలాహలంగా కోనసాగింది.పోతురాజుల వేషధారణ ఆకట్టుకుంది.



## భాగ్యలక్ష్మి దేవాలయం- శ్రీసింహవాహినీ మహంకాళి అమ్మవారికి

# పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీభాగ్యలక్ష్మి అమ్మవారు,లాల్‌దర్వాజాలోని శ్రీసింహవాహినీ మహంకాళి అమ్మవార్ల ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని, కరోనా వంటి మహామ్మారి రాకుండా అమ్మవారు ప్రజలందరిని కాపాడాలని రాష్ట్ర మంతివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అమ్మవారిని ప్రార్థించారు. ఆదివారం పాత నగరం బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని చార్మినార్‌లోని చారిత్రాత్మకమైన శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయం, లాల్‌దర్వాజాలోని చారిత్రాత్మకమైన శ్రీ సింహవాహినీ మహంకాళి అమ్మవారి దేవాలయాలను సతీసమేతంగా దర్శించుకుని,అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలను సమర్పించి, అమ్మవారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గత ఏడాది వర్షాలు లేక రైతులంతా ఇబ్బంది పడ్డారని, ఈసారి అమ్మవారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు పడాలని, రాష్ట్రం పాడి పంటలతో పచ్చగా ఉండాలని,ప్రజలంతా సుభిక్షంగా ఉండాలన్నారు. అఖిల పక్ష నిర్ణయానికి అనుగుణంగా పాత డిజైన్‌తో కొత్త ఉస్మానియా ఆసుపత్రిని నిర్మిస్తామని, హైదరాబాద్‌తోపాటు వివిధ జిల్లాల ప్రజల ఆరోగ్యాలను దెబ్బతిస్తున్న మూసీనదిని ప్రక్షాళన చేస్తున్నట్లు ఆయన చెప్పారు. పాత బస్తీ స్థితిగతులను మార్చేందుకు మెట్రోను విస్తరిస్తున్నామని, మేడిగడ్డ బ్యారేజీ కుంగడంలో కుట్ర ఉందన్న బి.ఆర్.ఎస్. వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.ఆర్. వ్యాఖ్యలపై స్పందించాలని, దేవాలయం దగ్గర రాజకీయాలు మాట్లాడడం భావ్యంకాదని ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు తగిన బదులు ఇచ్చారు. మేడిగడ్డ కుంగినప్పుడు అధికారంలో ఉన్నది కె.టి.ఆర్.యేనని,అయినా కుట్రలు చేస్తే డ్యామ్ లోపలికి ఏలా కుంగుతుందని ఆయన ప్రశ్నించారు. పోటీ చేసిన సగం సీట్లలో బి.ఆర్.ఎస్.పార్టీ డిపాజిట్లు కోల్పోయిందని, ఈ పార్టీ గురించి ఏంత తక్కువ మాట్లాడితే,అంత మంచిదన్నారు.

# బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

## ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ సర్పంచ్



జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో ఆదివారం నిర్వహించిన బోనాల జాతర ఉత్సవాలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి హజరయ్యారు. మహంకాళి ఆలయ చైర్మన్ కారింగుల రాజుగౌడ్ కమిటి సభ్యులుఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘనంగా స్వాతగం పలికారు. ఈసందర్భంగా ఆయన బీఆర్ఎస్ నాయకులు భాషవోని కొండల్, రెడ్డిశెట్టి మహేష్, బండకింది ప్రసాద్‌గౌడ్‌లతో కలిసి మహంకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి బోనం సమర్పించి ఆలయంలో ఉన్న మేయర్ దొంతగాని శాంతికోటేష్‌గౌడ్ ఎమ్మెల్యే మల్లారెడ్డికి బొనాల పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ కారింగుల శంకర్‌గౌడ్ ఎమ్మెల్యేకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజలు అందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట కార్పోరేటర్ గొడుగు వేణుముదిరాజ్, సింగన్న బాలరాజ్, బొయినపల్లి నర్సింహ, మాదవ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గోన్నారు.

## చిలకలగూడా కట్ట మైసమ్మను దర్శించుకున్న దేవాదాయ శాఖ మంత్రి కొండాసురేఖ, ఆదం సంతోష్



సీతాఫలమండి, మేజర్ న్యూస్: ఆదివారం రోజున బోనాల జాతర సందర్భంగా ఆదం సంతోష్ కుమార్, దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ చిలుకలగూడా కట్టమైసమ్మ ఆలయాన్ని సందరిశంచి బోనం సమర్పించుకున్నారు. అదే విధంగా సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆదం సంతోష్ కుమార్ కార్యకర్తలతో కలిసి, సికింద్రాబాద్ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి అమ్మవారి పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో (ఎన్ఎస్‌యుఐ), వైస్ ప్రెసిడెంట్ ఆదామ్ సృజన్ కుమార్, అమర్నాథ్ గౌడ్, సతీష్, అనిల్ కుమార్ రైల్వే శ్రీను, శ్రీను రెడ్డి, వెన్న తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హుడా కాలనీలో ఘనంగా బోనాల జాతర

## ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం హుడా కాలనీలో బోనాల ఉత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో ఉత్సాహంగా సాగిన ఉత్సవంలో కాలనీల వాసులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఉత్సవంలో స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్ పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు సంజయ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలయమైన బోనాల ఉత్సవాల ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. ప్రకృతి సిద్దంగా వచ్చే వరదలు, అంటు వ్యాధుల నుంచి అమ్మ వార్లు ప్రజలందరిని కాపాడాలని కోరుతు జరిగే బోనాల పండుగ తెలంగాణకు ఎంతో విశిష్టమైనదన్నారు. అమ్మ వార్ల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని ఈ సందర్భంగా సంజయ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీ అధ్యక్షులు ఆనంద్‌రాజ్, ప్రధాన కార్యదర్శి కె. సతీష్‌కుమార్, శ్రీశ్రీ పోచమ్మతల్లి దేవాలయం చైర్మన్ ఎన్. రాములు, ప్రధాన కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు, మురళి, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కేంద్ర మంత్రి ఎస్.జైపాల్‌రెడ్డి వర్ధంతిలో పాల్గొని నివాళులు అర్పించిన సి.ఎం. ఏ.రేవంత్‌రెడ్డి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మాజీ కేంద్ర మంత్రి ఎస్. జైపాల్‌రెడ్డి 5వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం నెక్లెస్ రోడ్డులోని స్ఫూర్తి స్థల్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి కుటుంబ సభ్యులతోకల్సి ఎస్.జైపాల్‌రెడ్డి విగ్రహానికి, చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. స్వర్గీయ ఎస్.జైపాల్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించిన వారిలో రాష్ట్ర శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, జిల్లా ఇన్‌ఛార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్,ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి,పలువురు ఏం.పి.లు, ఏమ్మెల్యేలు, ఏమ్మెల్సీలు తదితరులు పాల్గొని ఎస్.జైపాల్‌రెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు.



## బోనాలు సమర్పించిన ఉప్పు ఫ్యామిలీ



కూకట్ పల్లి, మేజర్ న్యూస్: తెలంగాణ సంస్కృాఎతి సాంప్రదాయాల్లో భాగంగా బోనాల పండుగ సందర్భంగా ఉప్పు రామకృాష్ణ ఫ్యామిలీ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర నాయకులు ఉప్పు రామకృాష్ణ కుటుంబ సభ్యులైన ముత్తయిదువలు బంగారు మైసమ్మ ఆలయంలో అమ్మవారికి బోనాల సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు.

## శ్రీ బల్కంపేట్ ఎల్లమ్మకు బోనం సమర్పించిన కోట నీలిమ



డెప్యూటీ సిటీ ఇంచార్జ్ మెజర్ న్యూస్; శ్రీ బల్కంపేట రేణుక ఎల్లమ్మ ఆలయంలో బోనాల సంద ర్భంగా సనత్ నగర్ నియోజకవర్గ టిపిసిసి ప్రధాన కార్యదర్శి డా. కోటా నీలిమ ఎల్లమ్మ అమ్మవారికి బోనం సమర్పించి ప్రత్యేక వూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముందుగా రాష్ట్ర ప్రజలందరికీ బోనాల శుభాకా ంక్షలు తెలిపారు తెలంగాణలో బోనాలకు పెట్టింది పేరు బోనాల పండుగ అని ప్రతి సంవత్సరం తెలంగాణ సాంప్రదాయంగా ఆడపడుచులు బోనాల జరువుకుంటారని రాష్ట్ర ప్రజలు బల్కంపేట ఎల్లమ్మ పోచమ్మ ఆశీస్సులతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్మంతులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రావు, శ్రీనివాస్ రెడ్డి, నవీన్, రాజేశ్వరి, సవిత ,అనిత, అశ్విని లక్ష్మి పాల్గొన్నారు

సూర్య



# డా'చేరాల ప్రకాష్‌కు అమెరికన్ విస్డం పీస్ యునివర్సిటీ గౌరవ డాక్టరేట్ ప్రదానం





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : కళా, సేవా, సాహిత్య రంగంలో విశేష కృషి చేస్తున్నందుకు గాను భూదాన్ పోచంపల్లి కి చెందిన సీనియర్ జర్నలిస్టు, జానపద గాయకుడు, రచయిత చేరాల ప్రకాష్ కు రెండో గౌరవ డాక్టరేట్ లభించింది. తమిళనాడులోని పాండిచ్చేరికి చెందిన అమెరికన్ విస్డం పీస్ యునివర్సిటీ ఆయన సేవలను గుర్తించి గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. ఆదివారం పాండిచ్చేరిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రముఖుల చేతుల మీదుగా ఆయన ఈ గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ సేవతో పాటు కళా సేవ చేస్తున్నందుకు నన్ను గుర్తించి గౌరవ డాక్టరేట్ అందజేసినందుకు ఏంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విజయం అకాడమీ ఫౌండర్ బి బాబు విజయన్, తమిళనాడు ఎక్స్ ఎమ్మెల్యే కే ఏ మనోకరన్, రిటైర్డ్ జడ్జ్ డాక్టర్ జె హరిదాస్, డాక్టర్ ఎస్ జ్ఞాన శేఖర్, డాక్టర్ కుమార్ గురు, డాక్టర్ శ్రీధర్ పి, డాక్టర్ ఎస్ రవిచంద్రన్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ




మునుగోడు, మేజర్‌న్యూస్ : సమస్యలకు నిలయాలుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు ఉన్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ అన్నారు. ఆదివారం ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ ప్రభుత్వ ఎస్సి బాలుర, బిసి బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహానికి సంబంధించిన భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరిందని, భవనం మొత్తం కూలిపోతుందని దానివలన అక్కడ ఉన్నటువంటి విద్యార్థులు భయభ్రాంతులకు గురవుతున్నారని అవేదన వ్యక్తం చేశారు. వెంటనే వసతి గృహానికి సొంత భవనం నిర్మించి విద్యార్థులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే విద్యార్థులకు మరుగు దొడ్లు, స్నానపు గదులు లేవని, మంచినీటి ప్లాంటు లేదని దాని వలన నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు వసతిగృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మానవత్వం లేదా అని ఆయన ప్రశ్నించారు. అలాగే బీసీ బాలుర హాస్టల్ కి సొంత భవనం లేదని వెంటనే భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. అద్దె భవనం కావడం వలన విద్యార్థులకు సరిపడ స్నానపు గదులు,మరుగుదొడ్లు, మూత్రశాలలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారనీ వాపొయ్యారు. బీసీ బాలికల హాస్టల్ లో మంచినీటి ప్లాంటును ఏర్పాటు చేయాలని,అలాగే బాత్రూములు చెడి పోయాయని వెంటనే బాగు చేయాలని, విద్యార్థులకు దుప్పట్లు ప్లేట్లు పెట్టెలు, డ్రెస్సులు పూర్తిగా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. వసతి గృహాలని పరిశీలన చేసిన వారిలో మండల నాయకులు గోపగోని ఉదయ్, అనిల్, కార్తీక్, వినయ్, మహేష్ తదితరులు ఉన్నారు.

# చేనేత సమస్యలు పరిష్కరించాలని చండూరులో చేనేతల మహా ర్యాలీ

## చౌరస్తాలో రాస్తారోకోతో నిలిచిపోయిన వాహనాల రాకపోకలు

## ప్రింటెడ్ చీరెలను దహనం చేసిన కార్మికులు





చండూర్ మేజర్ న్యూస్ః సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చండూరులో చేనేత కార్మికులు మాస్టర్ వీవర్లు, పద్మశాలీలు ఆదివారం చేనేత మహా ర్యాలీని చెపట్టారు. ముందుగా అందరూ మార్కండేయ దేవాలయానికి చేరుకొని అక్కడ నుంచి ప్లకార్డులు, ప్లెక్సీ ప్రదర్శిస్తూ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేస్తూ చౌరస్తాకు చేరుకున్నారు. రోడ్డుపై బైఠాయించి రాస్తారోకొ చేశారు. దీంతో కొద్దిసేపు ట్రాఫిక్ అంతరాయం జరిగింది. ప్రింటెండ్ చీరలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ వాటిని దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 11 నెలలుగా త్రిఫ్ట్ ఫండ్ నిధులు రావడం లేదని, 8 నెలలుగా ఆగి చేనేత మిత్ర నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిలువ ఉన్న వస్త్రాలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ పథకాలకు ప్రభుత్వం చేనేత పంపిణీ చేయాలని కోరారు. రైతు రుణమాఫీ మాదిరాగానే చేనేత రుణమాఫీని చెపట్టాలని ప్రభుత్వ పూచికత్తు పైన కార్మికులకు 2 లక్షల రూపాయల చొప్పున రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రింటెండ్ చీరలను వెంటనే ప్రభుత్వం అరికట్టాలని డిమాండ్ చేశారు. వయసుతో సంబంధం లేకుండా చేనేత భీమాను అమలు చేయాలని డిమాండ్ చేశరాఉ. చేనేత రంగానికి 2000 కోట్లు కేటాయించాలన్నారు. తమ పోరాటం దీంతో ఆగదని ప్రభుత్వం స్పందించకుంటే మరిన్ని పోరాటాలకు సిద్దంగా ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాస్టార్ వీవర్ల సంఘం అధ్యక్షుడు జూలురు ఆంజనేయులు, కార్మిక సంఘం అధ్యక్షుడు తిరందాసు శ్రీనివాసులు, చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్, డిసిసిబి డైరెక్టర్ జూలురు శ్రీనివాస్, కౌన్సిలర్ రాధిక శ్రీనివాసులు, జాతీయ అవార్డు గ్రహీత గంజి యాదగిరి కందగట్ల భావన ఋషి, ఉభయ కమిటీ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, కర్నాటి శ్రీనివాసులు, పులిపాటి ప్రసన్న, దుస్స గణేష్ పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్, సిసి కెమెరాలు ప్రారంభించిన ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం బహుపేట గ్రామంలో సీసీ కెమెరాలు, వాటర్ ప్లాంట్‌ను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నేర నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. ప్రజలుకు మంచి నీరు అందించాలనే ఉద్దేశంతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు,డీసీపీ రాజేష్ చంద్ర, ఏసీపీ, సిఐలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మూడవ తరగతి వరకు అంగనవాడిలో చదివించాలని

# ప్రభుత్వ నిర్ణయాన్ని మానుకోవాలి

## ఉపాధ్యాయులకు పెండింగ్‌లో ఉన్న డీఏలను చెల్లించాలి

## ఇంగ్లీషు మీడియం ఉపాధ్యాయులను నియామకం చేపట్టాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విద్యారంగాన్ని సంక్షోభం నుండి కాపాడాలని టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్ రాములన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోటిఎస్ యూటీఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్ లో కోదాడ మండలం తొగ్రరాయి ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ సోషల్ ఉపాధ్యాయుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన మేకల సుధాకర్ రావు ఉద్యోగ విరమణ అభినందన సభలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. ప్రాథమిక పాఠశాలలో అరకొరగా విద్యార్థులు ఉన్న సందర్భంలో అంగన్వాడిలో ఒకటో తరగతి నుండి మూడవ తరగతి వరకు విద్యార్థులను కొనసాగించాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయాన్ని టీఎస్ యుటిఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు ఇంగ్లీష్ మీడియం లో ఉపాధ్యాయులను నియామకం చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న డిఏలను వెంటనే చెల్లించాలని కోరారు ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికుల లేక పారిశుద్ధ్యం మరుగున పడిందని ప్రధానోపాధ్యాయులు! ఉపాధ్యాయులు విద్యార్థులు తరగతి గదులను ఊడ్చుకునే దుస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే స్కావెంజర్ నియామకం చేపట్టాలని కోరారు.ప్రభుత్వ విద్యారంగా పరిరక్ష ణలో ఉపాధ్యాయులు భాగస్వాములు కావాలని కోరారు.అనంతరం సుధాకర్ రావు దంపతులను టీఎస్ యుటిఎఫ్ కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్ సోమయ్య ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కార్యదర్శులు ఎన్.నాగేశ్వర రావు, శ్రీదేవి, ఆడిట్ కమిటీ సభ్యులు జనార్ధన్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డివిజన్లోని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

# కొత్తగా పట్టా పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## - వ్యవసాయ అధికారి సుదగాని శ్రీనివాస్ గౌడ్

## - ఆగస్టు 5 లోపు తప్పనిసరిగా వివరాలు అందజేయాలి



మునుగోడు, మేజర్‌న్యూస్ : కొత్తగా పట్టా పొందిన రైతులు తప్పనిసరిగా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని మునుగోడు మండల వ్యవసాయ అధికారి సూదగాని శ్రీనివాస గౌడ్ తెలిపారు. ఆదివారం సూర్య ప్రతినిధి రైతు భీమా గురుంచి ఫోన్‌లో సంప్రదించగా జూన్ 28, 2024 వరకు కొత్త పట్టాదారు పాసు పుస్తకం వచ్చినవారు ఇంతవరకు రైతు బీమా చేసుకోలేకపోయిన రైతులు మాత్రమే రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని వెల్లడించారు. గతంలో రైతు బీమా చేసుకున్న రైతులు బీమాలో మార్పులు చేర్పులు ఉన్నట్లయితే ఆధార్ కార్డు లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు ఈ నెల 30 తేదీ వరకు నమోదు చేసుకోవాలనీ సూచిం చారు. కొత్తగా పాసుబుక్ వచ్చిన రైతులు రైతు బీమా చేసుకొనుటకు దరఖాస్తు ఫారంతో పాటు, రైతు పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకోని స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారులకు కలసి సమర్పించాలన్నారు. 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని తెలిపారు. ఆధార్ కార్డులో 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు వయసు ఉన్న రైతులు మాత్రమే బీమా చేసుకోవాలని కోరారు.ఇప్పటి వరకు రైతు బీమా చేయించుకొని రైతుల వివరాలు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద మరియు రైతు వేదికల యందు అందుబాటులో ఉన్నాయన్నారు.తప్పనిసరిగా దరఖాస్తు దారుడు మాత్రమే ఆగస్టు 5 తేది లోపు వివరాలు సమర్పించుకోవాలని తెలిపారు.